www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 20 అక్టోబర్ 2025



నేటి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

ప్రజాశక్తి-రాయచోటి

అన్నమయ్య కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యాక్రమాన్ని దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా కార్యక్రమం ఉండదని పేర్కొన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు జిల్లా కలెక్టరేట్‌కు రావద్దని సూచించారు. అర్జీదారులు వారి అర్జీలను Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు. వారు నమోదు చేసుకున్న అర్జీలు, వాటి పరిష్కార స్థితి గురించి సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100కి నేరుగా సంప్రదించగలరని కలెక్టర్ పేర్కొన్నారు. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న అర్జీలకు ప్రభుత్వ పనిదినాల్లో పరిశీలించి వాటి పరిష్కారానికి చొరవ చూపుతామని పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని, సమస్యల పరిష్కారానికి అధికారులు కట్టబడి పని చేయాలని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అధికారులు ప్రజలు కార్యకర్తలుతో మంత్రి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలు, అర్జీలు మంత్రికి సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు విశేష కృషి చేస్తామని పేర్కొన్నారు. గతంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పేదలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రికి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.

రూ.60 లక్షలతో సిసి రోడ్డు ప్రారంభం

పట్టణంలోని కె.రామాపురం నుంచి మంగలి కాలనీ మీదుగా మదనపల్లి రోడ్డు వరకు రూ.60 లక్షల ఖర్చుతో టిడిపి నాయకుడు మాజీ కౌన్సిలర్ చెంగా ఈశ్వరయ్య నిర్మించిన నూతన సిసి రోడ్డును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో వరద ముప్పు ప్రాంతాలు, శివారు కాలనీల్లో సిమెంట్ రహదారులు నిర్మిస్తామని పేర్కొన్నారు. పట్టణ పరిధిలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ, పురపాలక, ఇతర అధికారులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.98 కోట్లతో వెలిగల్లు నుంచి రెండో నీటి పథకం పనులు చేపట్టామని, త్వరలోనే పనులు పూర్తి చేసేలాచర్యలు తీసుకుంటున్నటుల చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి, ఎపిఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి, ఫారెస్ట్ డైరెక్టర్ రెడ్డయ్య యాదవ్, అర్చన విద్యా సంస్థలు అధినేత పి.మదన్‌మోహన్‌రెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సిసి రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

నిబంధనలు పాటించాలి

- జిల్లా అగ్నిమాపక అధికారి టి.అనిల్ కుమార్

ప్రజాశక్తి -రాయచోటి

జిల్లాలో ప్రజలందరు నిబంధనలు పాటించి, ప్రమాద రహిత దీపావళి పండగను జరుపు కోవాలని జిల్లా అగ్నిమాపక అధికారి టి.అనిల్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో సోమవారం దీపావళి పండగ సందర్భంగా అగ్నిమాపక కార్యాలయాలు, బాణాసంచా ఫ్యాక్టరీలు వివరాలు, ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజాశక్తికి ఇచ్చిన ముఖాముఖిలో ఆయన వివరించారు.



జిల్లాలో అగ్నిమాపక కేంద్రాలెన్ని ఉన్నాయి?

జిల్లా కేంద్రమైన రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, రాజంపేట, రైల్వేకోడూరు, పీలేరు, వాల్మీకిపురం, మదనపల్లె, ములకలచెరువు ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలున్నాయి. 8 వాహనాలు, ఒక జీపు, ఒక బుల్లెట్ వాహనాలు అందుబాటులో ఉన్నాయి.

జిల్లాలో బాణాసంచా ఫ్యాక్టరీలెన్ని ఉన్నాయి?

జిల్లాలో 36 లైసెన్స్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. మదనపల్లి డివిజన్‌లో 8, రాజంపేట డివిజన్‌లో 8, రాయచోటి డివిజన్‌లో 20 బాణాసంచా ఫ్యాక్టరీలు ఉన్నాయి.

ఫైర్ ఆఫీసర్లు పని వివరాలు తెలపండి?

ఫైర్ ఆఫీసర్లు వివిఐపి స్టాండ్‌బై, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి, గవర్నర్, జెడ్‌ప్లస్ కేటగిరి తదితర స్టాండ్‌బై డ్యూటీకి హాజరవుతారు. ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం, 24 గంటలు ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండడం, పెట్రోల్ బంక్, గ్యాస్ గోడెన్ సినిమా థియేటర్లు పాఠశాలలో ఆసుపత్రులు ఫ్యాక్టరీలకు అగ్నిమాపక శాఖ వారు ఎసిసి సర్టిఫికెట్ మంజూరు చేస్తారు.

ఫైర్ మేన్లకు ఎలాంటి శిక్షణ ఇస్తారు?

ఫైర్‌మెన్లు అగ్నిమాపక కార్యాలయంలో విధుల్లో చేరేటప్పుడు నాలుగు మాసాల పాటు శిక్షణ నిర్వహిస్తారు. స్విమ్మింగ్ శిక్షణ తర్వాత గోవా, బెంగళూరు, ఒరిస్సా ప్రత్యేక శిక్షణకు పంపిస్తారు. నాగపూర్లో శిక్షణ ఇస్తారు.

ఎన్ని షాపులకు అనుమతులు ఇచ్చారు?

దీపావళి పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా తాత్కాలికంగా 323 షాపులకు అనుమ తులు ఇచ్చాం. వన్‌మెన్ కమిటీ ప్రకారం స్థానిక తహశీల్దార్, పోలీసుస్టేషన్, ఎపిఎస్‌పిడిసిఎల్, ఫైర్ సిబ్బంది గ్రౌండ్‌ను ఎంపిక చేస్తాం. వీరు నిర్దేశించిన గ్రౌండ్‌లో షాపులను ఏర్పాటు చేసుకోవాలి. షాపులను ఐరన్ రేకులతో ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి షాపూ మూడు మీటర్ల దూరం ఉండాలి. ఎదురు ఎదురుగా ఉండకూడదు. ప్రతిషాపులో రెండు ఫైర్ సిలిండర్లు, రెండు వాటర్ డ్రమ్ములు తగినంత ఏర్పాటు చేసుకోవాలి. నో స్మోకింగ్ బోర్డును ఏర్పాటు చేసుకోవాలి. పార్కింగ్ స్థలం దూరంలో ఏర్పాటు చేసుకోవాలి.

ప్రజలకు సలహాలు, సూచనలు ఏమిస్తారు?

టపాకాయల ప్యాకెట్ మీద రాసి ఉన్న జాగ్రత్తలు కచ్చితంగా పాటించాలి. టపాసులు కాల్చే సమయంలో నీటి బకెట్‌ను అందుబాటులో ఉంచుకోవాలి. టపాకాయలను విశాలమైన మైదానంలో కాల్చాలి. పూరిగుడిసెలు, గడ్డివాములు, పశువుల పాకలు, పెట్రోల్ బంకులు దగ్గర పటాకాములు కాల్చవద్దు. కాల్చేటప్పుడు కాటన్ డ్రస్సులు (నూలు దుస్తులు) ధరించాలి. ఇతర ప్రమాదకర ప్రాంతాల్లో కాల్చరాదు. ఏదైనా ప్రమాదం సంభవిస్తే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలి. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో దీపావళి పండుగను జరుపుకోవాలి.

పరవళ్లు తొక్కుతున్న గార్గేయనది

- ప్రమాద హెచ్చరికలు జారీ చేసిన అధికారులు



ఉప్పొంగి ప్రవహిస్తున్న గార్గేయనది

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు పరిసరాల్లో కురుస్తున్న వర్షానికి గార్గేయనది పరవళ్ళు తొక్కుతోంది. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల ఫలితంగా సమృద్ధిగా వర్షాలు కురుస్తు న్నాయి. చిత్తూరు జిల్లా, సోమల మండలంలోని పెద్ద ఉప్పరపల్లి అటవీ ప్రాంతంలో విస్తా రంగా వర్షాలు కురుస్తుండడంతో వర్షం నీరు గార్గేయ నదికి అధికంగా చేరుతోంది.నది ఉధృ తంగా ప్రవహిస్తోంది. నదీపరివాహక ప్రాంతాల్లోని చెరువులు, కుంటల్లో నీరు నింపుకునేం దుకు ఆయకట్టు రైతులు సామూహికంగా ముందుగనే సప్లై ఛానళ్లను శుభ్రం చేసి ఉంచుకుని, నీటిని కాలువల్లోకి మళ్లించి తద్వారా చెరువులు, కుంటలను నీటితో నింపుకునే పనుల్లో అన్నదాతలు నిమగ్నమయ్యారు. నది నీరు పింఛ ప్రాజెక్టు వైపుకు జోరుగా ప్రవహిస్తోంది. గార్గేయనదికి అడ్డంగా వాహనదారులు రోడ్డు దాటే ప్రయత్నంలో చోటు చేసుకున్న గత ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని తహశీల్దారు శివకుమార్ తమ సిబ్బందిని అప్రమత్తం చేశారు. మండల పరిధిలోని నూనేవాండ్లపల్లి సమీపంలో నదిని ఎవరూ దాటడానికి వీలు లేకుండా, నదికి ఇరువైపులా రోడ్డుకడ్డంగా కంచె వేయడంతోపాటు హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పశువులను కడగడం కోసం కూడా నదికి ఎవరూ రాకుండా అక్కడ రెవెన్యూ సిబ్బందిని కాపలా ఉంచారు.

ఉద్యోగుల డిమాండ్లపై సిఎం స్పందన హర్షణీయం

- ఎపి ఎన్‌జిఒ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు రెడ్డిశేఖర్

ప్రజాశక్తి-మదనపల్లె

ఉద్యోగుల డిమాండ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించడాన్ని మదనపల్లె ఎపిఎన్‌జిఒ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీపావళి పండుగకు ముందే ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయడం, ఆ సమావేశాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఎపి జెఎసి అధ్యక్షులు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి.వి.రమణకు మదనపల్లె శాఖ తమ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డిశేఖర్, శివప్రసాద్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ నెల నుంచి ఒక డిఎ విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం, హెల్త్ కార్డుల వ్యవస్థ సక్రమంగా నడిచేలా 60 రోజుల్లో కమిటీ ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని సమీక్షించేందుకు ఆదేశించడం, ఆర్‌టిసి ఉద్యోగుల ప్రమోషన్‌లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించడం వంటి నిర్ణయాలు ఉద్యోగులలో సంతృప్తిని కలిగించాయని తెలిపారు. ముఖ్యమంత్రితో జరిగిన చర్చలు స్నేహపూర్వకంగా, గౌరవ ప్రదంగా, హుందాతనంగా సాగినట్లు ఎన్‌జిఒ నాయకులు పేర్కొన్నారు. దాదాపు ఐదు సంవ త్సరాల తర్వాత ఈ స్థాయిలో ప్రభుత్వం ఉద్యోగ సంఘాల మధ్య ఇంత సమగ్రమైన చర్చ జరగడం సంతోషదాయకమన్నారు. మహిళా ఉద్యోగుల కోసం చైల్డ్ కేర్ లీవ్ పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన వారికి ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. హెల్త్ కార్డుల ప్యాకేజీ రేట్లు పెంపు, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని రూ.50వేల నుంచి రూ.1లక్షకు పెంపు, వైద్య సేవల సీలింగ్‌ను రూన2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచడం వంటి నిర్ణయాలు ఉద్యో గులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఊరట కలిగించాయని అభిప్రాయపడ్డారు. ఎన్‌జిఒ హోమ్‌లకు మునిసిపల్ ప్రాపర్టీ టాక్స్ మినహాయింపు, బకాయిల రద్దు నిర్ణయం కూడా హర్షణీయమని పేర్కొన్నారు. పిఆర్‌సి కమిటీ ఏర్పాటు, 57వ మెమో ప్రకారం సుమారు 11 వేల మంది ఉద్యోగులను ఒపిఎస్ విధానంలోకి తీసుకురావాలనే సిఎం ప్రకటనను జెఎసి స్వాగతించిందన్నారు. మిగిలిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందుకు ఎపి ఎన్‌జిఒలు, జెఎసి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల సాధనలో ఇది మొదటి అడుగు మాత్రమేనని, భవిష్యత్తులో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యుల రైజేషన్, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి ప్రమోషన్లు, గురుకుల పాఠశాలలలో వయో పరిమితి 60 నుంచి 62 సంవత్సరాలకు పెంపు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు భద్రత కల్పన వంటి అంశాలపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు. **రాజంపేట :** దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఎను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్‌టిసి ఉద్యోగుల ప్రమోషన్‌లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఎపిఎన్‌జిఒ, ఎపి జెఎసి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్‌జిఒ కార్యాలయంలో తాలూకా అడహక్ కమిటీ కన్వీనర్ ఎం.వరదయ్య మాట్లాడుతూ దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. సమావేశంలో ఎపిఎన్‌జిఒ తాలూకా అడహక్ కమిటీ కోశాధికారి శ్రీనివాసరాజు, సభ్యులు ఎన్.హరిప్రసాద్ బాబు, ఆర్ఐ ఆర్.శేషం రాజు, టి.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. **రాయచోటి అర్బన్:** రాష్ట్రంలోని ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంపై సిఎం చంద్రబాబు సానుకూల స్పందన హర్షనీయమని ఎపిఎన్‌జిఒ సంఘం తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు వెంక టేశ్వర్‌రెడ్డి, మహాదేవ అన్నారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులకు దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఎను విడుదల చేయడం సంతోషదా యకమన్నారు. సమావేశంలో సంఘం కోశాధికారి దేవేంద్ర పాల్గొన్నారు.



ఒప్పందపత్రాలను చూపుతున్న సంస్థ ప్రతినిధులు

క్యూలైన్ సొల్యూషన్స్‌తో 'మిట్స్' ఒప్పందం

ప్రజాశక్తి-మదనపల్లె: మదనపల్లెకు సమీపంలోని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ లోని ఎలక్ట్రికల్ , ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం, తమిళనాడులోని హోసూర్ నగరంలో ఉన్న క్యూలైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని విసి డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థుల పారిశ్రామిక శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లు, పారిశ్రామిక సందర్శనలు, అతిథి ఉపన్యాసాలు, సహకార ప్రాజెక్టులు, పరిశోధన కార్యక్రమాలకు మార్గం సుగమం అవుతుందన్నారు. విద్యా రంగం , పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడం, విద్యార్థుల ఆచరణాత్మక అభ్యాస అనుభవాన్ని పెంపొందించడం ఈ ఒప్పంద ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. రామనాథన్ మాట్లాడుతూ పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులను వాస్తవ ప్రపంచ పరిస్థితుల్లో రాణించగల నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో ఇటువంటి ఒప్పందాలు కీలకమైన పాత్ర పోషిస్తాయని చెప్పారు. క్యూలైన్ సొల్యూషన్స్‌తో భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఆచరణాత్మక శిక్షణ, పారిశ్రామిక అనుభవం, పరిశ్రమ నిపుణుల సాంకేతిక మార్గదర్శకత్వం లభిస్తుందని వివరించారు.ఈ అవగాహన ఒప్పందం కింద పారిశ్రామిక శిక్షణలు, పరిశ్రమ సందర్శనలు, సాంకేతిక సెమినార్లు, నిపుణుల చర్చలు, ఇంటర్న్‌షిప్‌లు, ఉమ్మడి పరిశోధన కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. పరిశ్రమ-విద్యా సహకారాన్ని బలోపేతం చేయడంలో, విద్యార్థుల వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ ఒప్పందం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో క్యూలైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అరుణ్ అచ్చూరా, ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామనాథన్, స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ దీపాంకర్ రాయ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగ అధిపతి డాక్టర్ ఎ.వి.పవన్‌కుమార్, డాక్టర్ అరుళ్ కుమార్ పాల్గొన్నారు.

క్షత్రియుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : 'చమర్తి'

ప్రజాశక్తి -రాజంపేట : క్షత్రియుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, త్వరలో క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనానికి ఆతిధ్యం ఇస్తామని టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. ఆదివారం శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన క్షత్రియ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయనను క్షత్రియ ఫెడరేషన్ సభ్యులు శాలువా కప్పి జ్ఞాపిక అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజంపేటలో జరిగే ప్రతి క్షత్రియ సమావేశాన్ని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ శరత్ కుమార్‌రాజు ముందుండి కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో క్షత్రియుల ఎదుగుదలకు రాజకీయాల్లో, ఆర్థికంగా బలపడుతూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ కలసికట్టుగా నిలబడి రాష్ట్ర స్థాయిలో హక్కులను సాధించుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో కోస్తా జిల్లాల్లో క్షత్రియ సోదరులు ప్రతి ఏటా కార్తీక వనభోజనాన్ని ఏర్పాటు చేసుకుంటారని వివరించారు. రాయలసీమ జిల్లాల్లో ఈ సంవత్సరం రాజంపేట నియోజకవర్గం, నందలూరు చెయ్యేరు నది పక్కన వెలసిన శివాలయం దగ్గర ఈ సంవత్సరం కార్తీక మాసంలో క్షత్రియ వనభోజనం ఘనంగా నిర్వహించాలని అనుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్షత్రియ ఫెడరేషన్ చైర్మన్ సి.హెచ్.వెంకటపతి రాజు, ప్రధాన కార్యదర్శి డి.ఎస్.ఎన్.రాజు, అడ్వైజరి బోర్డు మెంబర్ జగన్నాథరాజు, రామకృష్ణంరాజు, నిషిత రాజు, ఫెడరేషన్ వైస్ చైర్మన్ శరత్ రాజు, రాయలసీమ క్షత్రియ వికాస్ ఫెడరేషన్ అధ్యక్షులు చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు పాల్గొన్నారు.



జగన్‌మోహన్ రాజును సన్మానిస్తున్న క్షత్రియులు

రాజ్యాంగ మూల స్తంభాలపై దాడి హేయం

- హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్



మాట్లాడుతున్న హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్

ప్రజాశక్తి-కడప అర్బన్

బిఆర్ గవాయిపై దాడి రాజ్యాంగ మూల స్తంభాలపై జరిగిన దాడిగా చూడాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి చంద్రకుమార్ తెలిపారు. ఆది వారం కడప నగరంలోని ఓల్డ్ రిమ్స్‌లోని బిసి భవన్‌లో జిల్లా పౌర సమాజం ఆధ్వర్యంలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి వ్యతిరేకంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రకుమార్ మాట్లాడారు జస్టిస్ బి.ఆర్.గవాయిపై దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన శారీరక దాడి కాదు ఇది భారత రాజ్యాంగం మూల స్తంభాలపై, ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలపై భావజాల దాడి అన్నారు. ఈ సంఘటన రాజ్యాంగపరమైన అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తిపై జరిగినప్పటికీ, మన సమాజంలో కులతత్వం ఎంత లోతుగా పాతుకుపోయిందో, అది ఎంత సున్నితమైనదో, ఎంత ప్రమాదకరమైనదో సంఘటన స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించమని దాడి చేస్తూ హెచ్చరిక ఇవ్వడం దేనికి సంకేతమో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు.సాక్షాత్తు భారత ప్రధానమంత్రి భారత్ వికసిత్ సభలో మాట్లాడుతూ దేశం వికసించాలంటే రాజ్యాంగం ఏకైక అడ్డంకి అని చెప్పడం ఆంతర్యం ఏమిటో ప్రజలం దరూ అర్థం చేసుకుంటే గవాయిపై జరిగిన దాడి అర్థమవుతుందన్నారు. బిజెపి చేస్తున్న కుట్రలను ప్రజలందరూ అర్థం చేసుకుని రాజ్యాంగాన్ని కాపాడుకు నేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎంతోమంది ఆర్థిక నేరస్థులు ఉన్నారని వీరందరూ స్విస్ బ్యాంకులో నల్లధనాన్ని పోగు చేసుకున్నారని, ఎన్నికలకు ముందు మాట్లాడిన మోడీ ఒక రూపాయి కూడా నల్లధనాన్ని వెనక్కి తీసుకురాలేదన్నారు. నాడు మోడీ చెప్పిన నల్లధనం రూ.60 లక్షల కోట్లు అయితే ఈరోజు అది రూ.90 లక్షల కోట్ల ఉందన్నారు. మరి ఈ డబ్బును ఎప్పుడు వెనక్కి తెస్తారు, ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల ఇస్తానని చెప్పిన మాటను ఎప్పుడు నెరవేరుస్తారని ప్రశ్నించారు.ఆర్ఎస్ఎస్ బిజెపిలు ఏ ఒక్క రోజైనా రైతులకు గిట్టుబాటు ధర గురించి మాట్లాడారా, స్వాతంత్రానికి ముందు, స్వాతంత్రం తర్వాత ఒక ఉద్యమమైన చేశారా, అసలు భారత జాతీయ జెండాను 2022 వరకు గౌరవించని ఏకైక ఒక సమస్త ఉంది అంటే అది బిజెపి, ఆర్ఎస్ఎస్ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత దుర్మార్గంగా వ్యవహరించే టువంటి వీరికి భారత ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. లాయర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడని భారతదేశంలో ఏదైనా పార్టీ ఉందా అంటే అది బిజెపి, ఆర్ఎస్ఎస్‌లే అని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ బిజెపిలు భారత్ వికసిత్ కోసం పనిచేయడం లేదు కేవలం అదానీ, అంబానీలను వికసింప చేయడానికి కోసం మాత్రమే పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. భారత దేశ ప్రజల శ్రమను ఆర్థిక దోపిడీని చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ గవాయిపై జరిగిన దాడి భారతదేశంలో ప్రత్యామ్నాయ భావజాలంపై జరిగిన దాడిగా కనిపిస్తుదని పేర్కొన్నారు. డాక్టర్ రాజా వెంగల్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపిలుమతోన్మాదాన్ని పెంచి పోషించడంతోపాటు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశాన్ని కాషాయ రంగుగా మార్చాలని కంకణం గట్టుకొని బిజెపి ఆర్ఎస్ఎస్‌లో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలో అడుగడుగునా మనువాద దుర్మార్గాలను వికసింప చేయడం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. దేశం అభివృద్ధి చెందడం అంటే గుజరాతీలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా మోడీ అమిత్యాలు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. లెనిన్ ప్రసాద్ మాట్లాడుతూ బిఆర్ గవాయిపై జరిగిన దాడి దేనికి ప్రతిఘటనగా కనిపిస్తుందో ప్రజలందరూ అర్థం చేసుకోవాలని తెలిపారు ఒక దళిత వ్యక్తి దేశ అత్యున్నత న్యాయమూర్తి కావడం అనేది రిజర్వేషన్ల ద్వారా సాధ్యమైన సామాజిక చలనం సంకేతం అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశం హిందువుల దేశంగా బిజెపి, ఆర్ఎస్ఎస్‌లో భావిస్తూ మతోన్మాదాలను ప్రేరేపిస్తున్నాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో బహుళత్వాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య సమానత్వాన్ని పెంపొందించే దిశగా ప్రజలందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నగర్ కార్యదర్శిలు వెంకట శివ, రామ్మోహన్, ఎల్ఐసి నాయకులు రఘునాథరెడ్డి, సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లా కుమారస్వామి, ఎన్జీవో నాయకులు రాజశేఖర్, శ్రీనివాసులు, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు కె.వి.రమణ,, మద్రిపాటి నాగరాజు, జన విజ్ఞాన వేదిక నాయకులు విశ్వనాథ్, యుటిఎఫ్ నాయకులు లక్ష్మీరాజ, ఎస్‌టియు నాయకులు సురేష్, రాయలసీమ ఎస్‌సి, ఎస్‌టి ఫోరం వెల్ఫేర్ అధ్యక్షులు, జెవి మహాజన రాజ్యం పార్టీ నాయకులు సంగటి మనోహర్, బిఎస్పి నాయకులు సగిలి గుర్రప్ప, బిఆర్ సోమన్న, ఐలు నాయకులు సుబ్రహ్మణ్యం, ఐఎల్ఎ నాయకులు గంగులయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మనోహర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు, వామపక్ష ప్రజాతంత్ర శక్తులు పాల్గొన్నారు.

'బుడ్డా' దాతృత్వం స్ఫూర్తిదాయకం : 'ఆకేపాటి'



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప అర్బన్

మహాదాత బుడ్డా వెంగళరెడ్డి దాతృత్వం అందరికీ స్ఫూర్తిదాయకమని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి అన్నారు. ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన కుమ్మరి దస్తగిరి రచించిన బుడ్డా వెంగళరెడ్డి జీవిత చరిత్ర పుస్తక పరిచయ కార్యక్రమం రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ కార్యదర్శి కొండూరు జనార్ధన్‌రాజు ఆధ్వర్యంలో ఆదివారం కడప హౌసింగ్‌బోర్డు కాలనీలోని శ్రీకోదండ రామాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేపాటి మాట్లాడుతూ డొక్కల కరువులో తిండి లేక వేలాది మంది రాయలసీమ ప్రజలు మృత్యువాత పడ్డారని పేర్కొన్నారు. అలాంటి సమయంలో బుడ్డా వెంగళరెడ్డి కొన్ని వేల మందికి కొన్ని నెలల పాటు అంబలి పోసి ప్రాణాలు కాపాడారన్నారు. ఆయన దాతృత్వం, సేవల గురించి భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కడపలో ఆయన విగ్రహ ఏర్పాటుకు అందరూ ముందుకు రావాలని, తనవంతు సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బుడ్డా వెంగళరెడ్డి దాతృత్వం, ఆయన చరిత్ర గురించి పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ పథకాలకు ఆయన పేరు పెట్టాలన్నారు. ఇందువల్ల భావి తరాలు ఆయన గురించి తెలుసుకుని స్ఫూర్తి పొందేందుకు వీలుంటుందన్నారు. ఈ విషయాన్ని తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని తెలిపారు. రాయలసీమ కార్మిక కర్షక సమితి అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాయలసీమకు చెందిన బుడ్డా వెంగళరెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డిలతోపాటు ఎందరో మహనీయుల సేవలు, త్యాగాలను వెలుగులోకి తీసుకు వచ్చేందుకు విశ్వవిద్యాలయాలు పరిశోధనలు చేపట్టాలని పేర్కొన్నారు. భయంకరమైన కరువు పరిస్థితుల్లో వెంగళరెడ్డి వేలాది మంది కరువు బాధితులను అక్కున చేర్చుకుని అంబలి పోసి ప్రాణాలు నిలుపడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఆయన జీవితం, సేవల గురించి ప్రభుత్వం కూడా విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నందన, డొక్కల, ధాతు వంటి భయానక కరువుల్లో రాయలసీమ ప్రజలు అనుభవించిన ఆవేదన, కన్నీళ్లు, అవమానాలు లాంటి అంశాల గురించి బ్రిటీషు గెజిటీర్లు, చరిత్ర పుస్తకాల్లో లేవన్నారు. ఆ విషయాలను చరిత్ర పరిశోధకులు వెలుగులోకి తీసుకు రాగలిగితే రాయలసీమ యువత ఈ ప్రాంత అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ముందుకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పుస్తక రచయిత దస్తగిరి, బుడ్డా వెంగళరెడ్డి ఐదవ తరం వారసులు బుడ్డా విష్ణువర్ధన్‌రెడ్డి, ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన కవి కర్నాటి రామకృష్ణారెడ్డి, పుస్తక సమీక్షకులు సాయిప్రసాద్, రెడ్డి సేవా సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రారెడ్డి, యూట్యూబర్ ప్రసాద్‌లను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయ ధర్మకర్త వెంకటరెడ్డి, కడప నగర డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు కె.చిన్నపరెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, నగర ప్రముఖులు పోతుల వెంకట్రామిరెడ్డి, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మానవత సంస్థ ప్రతినిధులు డాక్టర్ రామాంజులరెడ్డి, ఆచార్య సాంబశివారెడ్డి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.



టపాసుల దుకాణం అనుమతి పత్రాలను పరిశీలిస్తున్న ఎస్ఐ

టపాసుల గోడౌన్లలో ఎస్ఐ తనిఖీ

ప్రజాశకి-సుండుపల్లి

మండలంలోని సుండుపల్లి గ్రామపంచాయతీలో కటవకిందపల్లె సమీపంలోని. టపాసుల గోడౌన్లను ఆదివారం ఎస్ఐ శ్రీనివాసులు తనిఖీ చేశారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజల భద్రత కోసం ఎస్పి కీలక ఆదేశాలు జారీ చేశారన్నారు. టపాసుల గోడౌన్లలో భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయడం, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి ఉంచడం, స్టాక్ రిజిస్టర్, సరైన పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. పండుగ రద్దీ వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీస్తామని హెచ్చరించారు. పిల్లలు బాణసంచాలు కాల్చేటప్పుడు పెద్దలు పర్యవేక్షించాలని ఎస్ఐ కోరారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వర్షిత

ప్రజాశక్తి-పుల్లంపేట



గోల్డ్ మెడల్ సాధించిన వర్షిత

మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యన భ్యసిస్తున్న ఎం. వర్షిత రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైంది. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ కడప వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ నీలకంఠరావు తెలిపారు.నవంబర్‌లో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వర్షిత పాల్గొంటుందని పేర్కొన్నారు. వర్షిత రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ లీలా శ్రీహరి ప్రత్యేకంగా అభినం దించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా అద్భుతంగా రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాల ని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు.

ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలి : 'సుగవాసి'

ప్రజాశక్తి-రాయచోటి

దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయాలకు ప్రతిరూపం దీపావళివని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పండుగను సుఖ, సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ప్రసాద్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు. **మదనపల్లె అర్బన్ :** దీపావళి పండుగ ప్రజల జీవితాలలో కొత్తకాంతులు తీసుకురావాలని, కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారాలని మదనపల్లె 1,2 డిపోల గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ఆకాంక్షించారు. భారతదేశం సర్వమత సమ్మేళనమని, పర్వదినాలు మన సంస్కృతి, సాంప్రదాయలకు నిదర్శనమన్నారు. పండుగలను అన్ని మతాలవారు కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటిచెప్పడం మన దేశ గొప్పతనమన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు, కార్మికులకు, ఆర్‌టిసి డ్రైవర్లు, కండక్టర్లు, డిపో గ్యారేజీ కార్మికులకు,1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ నాయకులకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



బ్రహ్మయ్య ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు, ప్రముఖులు

ఘనంగా ఉద్దండం బ్రహ్మయ్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-రాజంపేట : పద కవితా పితామహుడు అన్నమాచార్యుల అవతరించిన గ్రామ ంలో జన్మించి తాళ్లపాక గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై గ్రామాభివృద్ధికి తన వంతు కృషిచేసిన ఉద్దండం బ్రహ్మయ్య విగ్రహావిష్కరణను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ విగ్రహావిష్కరణలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్ రాజు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు, శ్రీశైలం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతు గుంట రమేష్‌నాయుడు, అన్నమాచార్య విసి చొప్పా గంగిరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, జనసేన నాయకులు అతికారి కృష్ణ, శ్రీ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల అధినేత మోదుగుల పెంచలయ్య పాల్గొని బ్రహ్మయ్య ఘాట్ వద్దకు వెళ్లి పుష్పాలతో నివాళులు అర్పించి అనం తరం విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం వారు బ్రహ్మయ్య సేవలను కొని యాడారు. బ్రహ్మయ్య తనయుడు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన తండ్రి ధ్యానం, విలువలు, క్రమశిక్షణ తమకు స్ఫూర్తినిచ్చాయని, వాటిని తూచా తప్ప కుండా పాటిస్తూ ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్‌రాజు, జవ్వాజి అదృష్టదీపుడు, నరేంద్ర, జవ్వాజి మోహనరావు, సుదర్శన్ ,సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి రమణయ్య, జవ్వాజి ఆదినారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్వీ రమణ, రామ గోవిందు, టిడిపి రాజంపేట మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు, మహేష్, శివనారాయణ చౌదరి పాల్గొన్నారు.

ఉర్దూ ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం

- జాతీయ అవార్డుకు ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : స్థానిక పట్టణంలో ఉర్దూ ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం దక్కింది. నిమ్మనపల్లె జడ్‌పి హైస్కూల్‌లో ఉర్దూ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న టి.అబ్దుల్ నాదిర్షావలి జాతీయ ఉర్దూ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. క్వామీ ఉర్దూ శిక్షక్ కర్మచారి సంఘ్ నేతృ త్వంలో విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యా యులను గుర్తించి ఈ పురసా ్కరానికి ఉపాధ్యాయులను ఎంపిక చేస్తారు.మదనపల్లెకి చెందిన అబ్దుల్ నాదిర్షావలి అవకాశం దక్కించుకోవడం విశేషం. ఈ నెల 26న డిల్లీలోని గాలిబ్ అకాడమీలో జరిగే 'ది నేషనల్ ఉర్దూ టీచర్ అవార్డు' పురస్కారాల ప్రధానో త్సవం కార్యక్ర మంలో ఈ అవార్డును అందు కోనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం అబ్దుల్ నాదిర్షా వలి మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు.

గుంతలతో అధ్వానం..బెంగళూరు రహదారి

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టని అధికారులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె- బెంగుళూరు రోడ్డు గుంతలు తేలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో నిత్యం బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు అధికంగా తిరుగుతుంటాయి. బెంగుళూరు జాతీయ రహదారిలోని చిప్పిలి నుంచి చీకలబైలు వరకు వందల సంఖ్యలో గుంతలు పడ్డాయి. పైగా వర్షాకాలం కావడంతో రోడ్డంతా ఛిద్రంగా మారింది. వాహనదారులు వేగంగా వెళుతూ ఏమరపాటుగా గుంతల్లో వాహనాలు దిగడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా బెంగుళూరు రోడ్డులోని నక్కలదిన్నెతండా, పప్పిరెడ్డి పల్లి, చిప్పిలి, వేంపల్లి, కన్నెమడుగు వారిపల్లె, బార్లపల్లె, చీకిలబైలు దాక మోకాటి లోతు గుంతలు పడ్డాయి. ఈ రోడ్డులో ప్రయాణం నరకంగా ఉందని వాహనచోదకులు వాపోతున్నారు. రాత్రుల్లో మరీ ఇబ్బందిగా ఉందని, ఈ గుంతలు మృత్యు



గుంతలమయమైన బెంగుళూరు రోడ్డు

శకటంగా మారాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతరోడ్లను మరమ్మత్తు చేసి ప్రమాదాలను అరికట్టాలని వాహనచోదకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

ముందస్తు దసరా, దీపావళి వేడుకలు



దీపావళి వేడుకల్లో డిఎస్‌పి, ఎస్ఐ, పోలీసు సిబ్బంది

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండల కేంద్రం నిమ్మనపల్లె పోలీసు స్టేషన్లక్ష ఎస్ఐ తిప్పేస్వామి ఆధ్వర్యంలో దసరా, దీపావళి వేడుకలను ఆదివారం వేడుకగా నిర్వహించారు. మదనపల్లి డిఎస్‌పి మహేంద్ర, మదనపల్లి రూరల్ సర్కిల్ సిఐ సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పిఎస్ఐ శ్రీప్రియ ప్రత్యేక పూజల్లో ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు. స్టేషన్‌ను విద్యుత్ దీపాలతో, పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆయుధాలకు, సిబ్బంది వాహనాలకు పూజలు చేశారు. పోలీసు సిబ్బందికి, స్థానిక ప్రజలకు తీర్థ ప్రసాదాలను అందించారు. పోలీసు సిబ్బందికి స్వీట్లు, టపాసాలు పంపిణీ చేశారు. స్టేషన్‌లో పనిచేస్తున్న మహిళకు దీపావళి సందర్భంగా కొత్త బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పండుగను ప్రజలందరూ వారి కుటుంబంతో కలిసి సంతోషంగా ఆనందంగా జరుపుకోవాలన్నారు. దీపావళి అనేది చెడు పైన మంచి విజయం సాధించిన సందర్భంగా మనం జరుపుకుంటున్నామని, ప్రజలు కూడా చెడును, చెడు మార్గాలను వదిలి మంచిని ఎంచుకొని భవిష్యత్తును ఉన్నతంగా మలచుకోవాలన్నారు. ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

ధాత్రి ఆనంద నిలయంలో..

మదనపల్లె అర్బన్ : పట్టణంలోని ధాత్రి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆనంద నిలయంలో ఆదివారం దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అక్షరధాత్రి స్టడీ సెంటర్స్‌లో విద్యార్థులకు పాఠా లు బోధిస్తున్న టీచర్లకు హైదరాబాదుకు చెందిన స్ఫూర్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆనంద్ మెమోరియల్ ట్రస్ట్ వారు రూ.10వేలు ఆర్థిక సాయాన్ని క్రాకర్స్ కోసం అందించారు. ఈ మొత్తంతో స్టడీ సెంటర్లలోని టీచర్లకి క్రాకర్ బాక్సులను అందజేసి ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలతో సురక్షితంగా పటాకులను కాల్చాలని తెలియజేశారు.ఈ సందర్భంగా కృషి వికాస్ అధ్యక్షులు రమణచే దీపావళి జాగ్రత్తలు, అవగాహన కల్పించి, టపాసులను అక్షరధాత్రి టీచర్లకి అందజేశారు. ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి, బృందం ఆనంద్ మెమోరియల్ ట్రస్ట్ ,స్ఫూర్తి ఫౌండేషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

'చమర్తి' చాణక్యంతో కోవర్టులకు చెక్



రాజంపేటలో ఎన్నికైన నాయకులను ప్రకటిస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

- ఆరు మండలాల్లో ఏకగ్రీవ ఎన్నిక
- కోవర్టులకు తప్పని నైరాశ్యం
- కార్యకర్తల్లో హర్షం

ప్రజాశక్తి-రాజంపేట

రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీలో వర్గ పోరు ఉందని వేలెత్తి చూపుతున్న ప్రతిపక్ష పార్టీలకు, ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత లాభాపేక్షతోనో, రెడ్ బుక్ ఫీవర్ తోనో పసుపు కండువా కప్పుకుని పక్కనే బల్లెంలా తయారైన కోవర్టులకు సైతం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజు తన అపర చాణక్యంతో చెక్ పెట్టి కోవర్టులను నైరాశ్యానికి గురి చేశారని టిడిపి ఎస్‌సి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మందా శ్రీనివాసులు ప్రజాశక్తితో మాట్లాడుతూ ఇటీవల రాజంపేట నియోజకవర్గంలో జరిగిన సంస్థాగత ఎన్నికల్లో టిడిపి క్రమశిక్షణ, క్యాడర్ బలాబలగాలు బయటపడ్డాయన్నారు. సుండుపల్లి మినహా నియోజకవర్గంలోని 6 మండలాలలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, జగన్మోహన్ రాజు సారథ్యంలో మండలాధ్యక్షులను, క్లస్టర్ ఇన్చార్జులు, కో-క్లస్టర్ ఇన్‌ఛార్జి ప్రశాంత వాతావరణంలో ఐకమత్యంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వివరించారు. సుండుపల్లి మండలంలో టిడిపి అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ పడడంతో ఎన్నిక వాయిదా పడిందని తెలిపారు. వైసిపి చేస్తున్న దుష్ప్రచారాలు, అసత్యాలకు ఈ సంస్థాగత ఎన్నికలే గట్టి బుద్ధి చెప్పాయని అన్నారు.

పార్టీలో ఒక వర్గానికే కొమ్ముకాస్తూ మిగిలిన వారిని విస్మరి స్తున్నాడన్న ఫేక్ నాయకులు, కోవర్టుల దుష్ప్రచారాలు అవాస్తవమని జగన్ రాజు కులమతాలకు అతీతంగా పేద, ధనిక అన్న వ్యత్యాసం చూపకుండా నిజమైన కార్యకర్తలను అక్కున చేర్చుకుంటున్నారని తెలిపారు. పార్టీకి విధే యులుగా ఉన్న వారికే పదవులు లభించాయని, ఫేక్ నాయకులు ఇప్పటికైనా విష ప్రచారాలు మానుకోవాలన్నారు. టిడిపి ఆది నుంచి క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, ఇందులో భేషజాలకు తావు లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా చమర్తి సారథ్యంలో మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, కో-క్లస్టర్ ఇన్‌ఛార్జిలు తమ పరిధిలో ఐకమత్యంగా అందరినీ కలుపుకొని వాడవాడలా పసుపు జెండా ఎగరవేసి నియోజకవర్గ బాధ్య లు జగన్ రాజుకు బహుమతిగా అంది స్తామన్నారు.

నూతన కార్యవర్గ సభ్యులు వీరే..!



మందా శ్రీనివాసులు



మేడికొండ రవినాయుడు

నందలూరు మండల టిడిపి అధ్యక్షుడిగా జంగం శెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి పసుపులేటి ప్రవీణ్ కుమార్, కో-క్లస్టర్ చుక్క యానాది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంటిమిట్ట మండల అధ్యక్షుడిగా గజ్జల నరసింహారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిఈశ్వరయ్య, కో-క్లస్టర్ సుబ్బరాయుడు, వీరబల్లి టిడిపి మండల అధ్యక్షుడిగా ముద్దలూరు భానుగోపాల్‌రాజు, క్లస్టర్ ఇన్‌చార్జి పోరుమామిళ్ల చలపతి, కో-క్లస్టర్ నేతి రమేష్‌బాబు, సిద్ధవటం మండల టిడిపి అధ్యక్షుడిగా రాజశేఖర్‌యాదవ్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు రాజశేఖర్‌నాయుడు, శివశంకర్‌రెడ్డి, రాజంపేట పట్టణ టిడిపి మండల అధ్యక్షుడిగా దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలుగా కొల్లి రెడ్డయ్యనాయుడు, లింగాల శ్రీను, రాజంపేట రూరల్ టిడిపి అధ్యక్షుడిగా మేడికొండ రవి నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జి దగ్గుపాటి వెంకటేశ్వర్లు నాయుడు, క్లస్టర్ ఇంచార్జిగా కామినేని సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుండుపల్లె మండలం టిడిపి అధ్యక్ష పదవికి కల్లె రెడ్డప్ప, మాలేపాటి శివరామనాయుడు, చప్పిడి రమేష్ నాయుడు మధ్య త్రిముఖ పోటీ నెలకొనగా అధ్యక్ష పదవిని వాయిదా వేసి క్లస్టర్ ఇన్‌ఛార్జి మోహన్‌బాబు నాయుడు, ఓ క్లస్టర్ ఇన్‌ఛార్జి ఎల్.వి రమణను ఎన్నుకున్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

- నేడు ఎస్.కె.ఆర్.ఆస్పత్రి 34వ వార్షికోత్సవం

ప్రజాశక్తి-పీలేరు

స్థానిక పట్టణంలో గత 33 ఏళ్లుగా ప్రజలకు ఉన్నతమైన వైద్య సేవలందిస్తూ 34వ వసంతంలోకి అడుగుపెడుతున్నామని ఎస్.కె.ఆర్ హాస్పిటల్స్ నిర్వాహకులు డాక్టర్ ఎస్.కె. మహబూబ్‌బాష, డాక్టర్ వసిమ్ తెలిపారు.అధునాతన వైద్య పరికరాలతో ఆర్థోపెడిక్, పాలీట్రామా, వీడియో ఎండోస్కోపీ, కిడ్నీలో రాళ్లు అందుకు సంబంధిత వ్యాధులతో పాటు 24 గంటల అత్యవసర సంరక్షణ, ఫార్మసీ, జనరల్ మెడిసిన్, ఇంటెన్సివ్ పర్యవేక్షణ (ఐసియు)లో, ప్రసూతి, గైనకాలజీ, అల్ట్రాసౌండ్ స్కానింగ్, జనరల్ సర్జరీ, డిజిటల్ ఎక్స్-రే, లాపరోస్కోపిక్ సర్జరీ తదితర విభాగాల్లో కొద్దిసేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. క్లినికల్ లాబొరేటరీ సేవలను కూడా అందిస్తున్నట్లు చెప్పారు. తమ వైద్యశాలలో ఎన్టీఆర్ వైద్య సేవ, ఈహెచ్ఎస్, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు కూడా ఉన్నాయని ఈ స్కీములలో ఉచిత ఆపరేషన్లు కూడా చేస్తున్నామని తెలియజేశారు. థైరాయిడ్, ఫిస్టులా, ఫైల్స్, హెర్నియా, జీర్ణాశయ వ్యాధులు, కడుపులో కణుతులు, కేన్సర్ గడ్డలు, రొమ్ముల్లో గడ్డలకు కూడా ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. 24/7 అన్ని ఎమర్జెన్సీ, యాక్సిడెంట్స్, కడుపు నొప్పి వంటి సమస్యలకు వైద్యం అందిస్తున్నామని, సాధారణ, సిజేరియన్ కాన్పులు చేసే సౌకర్యం కూడా తమ వైద్యశాలలో ఉందన్నారు. పీలేరు పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వారు కూడా తమను 33 ఏళ్లుగా ఆదరిస్తున్నారని, వారి ఆదరణ ఇకముందు కూడా కొనసాగిస్తారన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.



పీలేరులోని ఎస్‌కెఆర్ ఆస్పత్రి

వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం : డిఎస్‌పి



మదనపల్లి నుంచి నిమ్మనపల్లికి సైకిల్‌పై వెలుతున్న డిఎస్‌పి మహేంద్ర

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మంచి ఆరోగ్యానికి వ్యాయామం అవసరమని, వ్యాయామంతోనే ఆరోగ్యంగా, దృఢంగా ఉండగల మని మదనపల్లి డిఎస్‌పి మహేంద్ర అన్నారు. ఆదివారం ఆయన మదనపల్లె నుంచి నిమ్మనపల్లె పోలీస్ స్టేషన్ వరకు సైకిల్ తొక్కుకుంటూ వచ్చి తిరిగి మదనపల్లెకు సైకిల్ పైనే వెళ్లారు. దీనితో 50 కిలోమీటర్లు సైకిల్‌ను తొక్కుకుంటూ వెళ్ళారు. నిమ్మనపల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. విధుల నిర్వహణలో ఆరోగ్యంపై శ్రద్ధ వహించకపోతే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. శారీర, మానసిక ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. శారీరకంగా దృఢంగా ఉండాలని, మంచి దేహదారుఢ్యం కలిగుండాలన్నారు. విధి నిర్వహణలో చాలా మార్లు వత్తిడికి గురయ్యే అవకాశలు ఉన్నాయని చెప్పారు. శారీరక వ్యాయామం, ధ్యానం, యోగా తప్పనిగా జీవన శైలిలో అలవర్చు కోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వలన ఆరోగ్యంగా ఉండగల మన్నారు. కాలినడక, యోగా, సైక్లింగ్, పరుగు వంటి వ్యాయామాలతో శరీరాన్ని చురుకుగా ఉంచుకోగలమన్నారు. పోలీసు సిబ్బంది చురుకుగా ఉండడానికి అనువైన వ్యాయా మాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ తిప్పేస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామీణ హోమ్ ఫుడ్‌ను ప్రారంభిస్తున్న శివరామరాజు

గ్రామీణ హోమ్‌ఫుడ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-రాజంపేట

బోయనపల్లిలోని అన్నమయ్య విగ్రహం ఎదురుగా అదే గ్రామానికి చెందిన సునీల్ కుమార్ గ్రామీణ హోమ్‌ఫుడ్స్ వ్యాపార సంస్థను ఏర్పాటు చేయగా ఆదివారం రాజంపేట జనసేన నాయకులు యల్లటూరు శివరా మరాజు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటలో ఆనాటి గ్రామీ ణ పద్ధతిలో చేసే పిండి వంటలు, పొడులు, పచ్చళ్ళు.. ఇప్పటి తరాల వారికి రుచితో పాటు ఆరోగ్యకరమైన వంటలు అందించడం కోసం ఈ వ్యాపార సంస్థను ప్రారంభించడం సంతోషంగా ఉంద న్నారు.పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, నాయక ులు మండెం అబూబకర్, పత్తి నారాయణ, సురేష్, మౌలా, గాజుల కులాయప్ప, శివశంకరరాజు పాల్గొన్నారు.

వీధికుక్కల దాడిలో 60 గొర్రెలు మృతి

- ఆదుకోవాలని గొర్రెల కాపరి కుటుంబం వేడుకోలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట



కుక్కలు దాడిలో మృతి చెందిన గొర్రెలు

వీధికుక్కల దాడి చేయడంతో 60 గొర్రెపిల్లలు మృతిచెందిన ఘటన శనివారం రాత్రి బి.కొత్తకోట మండలంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు బాలస్వామి వారిపల్లెకు చెందిన ఎం.బాబు గొర్రెలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.రోజులాగే గొర్రెపిల్లలను ఇంటి పక్కన గల షెడ్డులో ఉంచి పెద్దగొర్రెలను మేతకోసం అడవికి తోలుకెళ్లారు. సాయంత్రం వచ్చి చూడగా 60 గొర్రె పిల్లలను వీధికుక్కలు చంపితింటూ ఉండడం చూసి కన్నీటి పర్యంతమయ్యారు. బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ 60 గొర్రె పిల్లలు మృతి చెందడంతో లక్షలాది రూపాయలు నష్టపోయామన్నారు. ప్రభుత్వం , ప్రజాప్రతినిధులు స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నారు..ఇటీవల గ్రామాలలో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉందని,వాటిని నిర్మూలనకు అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కాలిబాటపై ఆక్రమణలు తొలగించండి

ప్రజాశక్తి-రాయచోటి : జిల్లా కేంద్రమైన రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి పక్కన ఉన్న కాలిబాటపై ఆక్రమణలను సంబంధిత అధికారులు తొలగించాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని జాతీయ రహదారి వెంబడి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌పై పాదాచరుల నడకకు గల ఆటంకాలను తొలగించాలని కోరారు. కాలిబాటలపై అక్రణల వల్ల చాలా మంది ప్రజలు అనివార్యంగా నడిరోడ్డుపై నడకవల్ల జరిగే ప్రమాదాలను నివారించాలన్నారు. రాయచోటి మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ నియంత్రణ అధికారులు, జిల్లా అధికారులు చొరవ తీసుకొని ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాలు తొలగించాలని ఆయన కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధతో ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

అన్నదాన ట్రస్టుకు రూ1.07 లక్షలు విరాళం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల పరిధిలోని మల్లయ్యకొండ మల్లికార్జున స్వామి ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు రూ.1.07 లక్షలు విరాళంగా అందింది. బెంగళూరుకు చెందిన ఎం.రవి కుమార్, ఎం. ప్రసన్న కుమార్ ఆదివారం ట్రస్టు ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ భాస్కర్‌రెడ్డికి విరాళం చెక్కును ఇచ్చారు. ట్రస్ట్ సభ్యులు వారిని శాలువాతో సన్మానిం చారు. ఏటా మహా శివరాత్రికి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులకు మూడు రోజులు ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తారు.



అన్నదాన ట్రస్ట్‌కు విరాళాన్ని అందిస్తున్న దాతలు

క్రైం కార్నర్

విహారయాత్రలో విషాదం

- ఈత కొడుతూ ఊపిరాడక యువకుడి మృతి

ప్రజాశక్తి కలకడ



మృతి చెందిన అజంతుల్లా

విహారయాత్రకు సరదాగా వచ్చిన ఒక కుటుంబంలోని యువకుడు మండలంలోని బాలయ్యగారి పల్లి పంచాయతీ జరిగడ్డ ప్రాంతానికి సమీపంలో ఉన్న ఝరిలో ఈత కొడుతూ ఊపిరాకడ మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు..మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ జరిగడ్డ ప్రాంతానికి సమీపంలో ఉన్న ఝరిలో సంబేపల్లి మండలం దేవపట్లకు చెందిన హకీమ్ కుమారుడు అజంతుల్లా(30) స్థానిక దేవపట్లలో హోటల్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఆదివారం తమ భార్య, పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి విహారయాత్ర కోసం వచ్చినట్లు తెలిపారు. అజంతుల్లా నీరు ఎక్కువగా ఉన్న ప్రాంతంలోకి ఈదుకుంటూ పోయి ఒడ్డుకు చేరలేక నీరు తాగడం వల్ల మునిగి పోయాడని తెలిపారు. వెంటనే 108 వాహనమునకు సమాచారం అందించడంతో హుటాహుటిన 108 సిబ్బంది పైలెట్ శ్రీనివాసులు, ఇఎంటి బివిపచలపతి వెళ్లి అజంమతుల్లాను కలకడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, ప్రథమ చికిత్స చేసిన అనంతరం మహల్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.అక్కడ వైద్యాధికారులు పరిశీలించి అజమతుల్లా మరణించినట్లు ధ్రువీకరించినట్లు తెలిపారు.కలకడ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విహారయాత్రకు వచ్చే వారికి అవగాహన కల్పించాలి

మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ జరిగడ్డకు సమీపంలో ఉన్న ఝరికోన ప్రాంతంలో సెలవు రోజుల్లో వివిధ ప్రాంతాల నుంచి విహారయాత్రలకు ప్రజలు వస్తుంటారని స్థానిక గ్రామస్తులు తెలుపు తున్నారు. వారం రోజులు గడవకముందే ఇదే ప్రాంతంలో ఇద్దరు మృత్యువాత పడడం విషాదకరమన్నారు. ఝరిలో నీరు ఎక్కువ ఉండడం, లోతైన నీటిమడుగులు ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి అవగా హన లేకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతూ మృతి చెందుతున్నారని పేర్కొన్నారు. కలకడ సర్కిల్ పరిధిలో ఉన్న కలకడ, కె.వి పల్లి పోలీసులు చొరవ తీసుకొని ఝరి ప్రాంతంలో నీరు ఎక్కువగా ఉన్న ప్రాంతం లోకి విహారయాత్రికులు పోకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కోరుతున్నారు.